www.vishalabharati.com
epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్
15 సెప్టెంబర్ 2023

# విశాల భారతి

GREATER HYDERABAD

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

మీకు వత్తిడి లేని జర్నలిజంపై ఆసక్తి ఉందా..? అయితే మీకు ఆ అవకాశాన్ని మేం కల్పిస్తాం. స్థానిక సమస్యలపై అవగాహనతో కూడిన అనుభవం ఉంటే చాలు.. సమాజహితమే లక్ష్యంగా వెలువడి, ఎంతో నిబద్ధతతో తక్కువ కాలంలోనే రాష్ట్ర వ్యాప్తంగా శరవేగంగా విస్తరిస్తున్న 'విశాల భారతి' తెలుగు దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరబాద్ మెదక్ జిల్లాల్లో పనిచేసేందుకు జిల్లా ఇన్‌చార్జిలు , మండల రిపోర్టర్లు కావలెను. జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.



సంప్రదించవలసిన నంబర్లు
ఫోన్ : 85004 62531,99084 15381
మెయిల్ : ashokvbnews@gmail.com



## సుప్రీంకోర్టు తీర్పు అమలు చేయని ప్రభుత్వంపై కేసులు పెట్టాలి

- సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు
- అంగన్వాడిల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలి
- అంగన్వాడీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి 26 వేల వేతనం ఇవ్వాలి

2



## ఆడపడుచులకు ప్రధాని మోడీ బొనాంజా

- పేదలకు 75 లక్షల 'ఉజ్వల' ఫ్రీ గ్యాస్ కనెక్షన్లు
- రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ ఆస్తులను కాపాడాలి
- కవితకు ఈడీ నోటీసులు.. బీజేపీకి సంబంధం లేదు
- ఆర్కేపురం డివిజన్ లో 'గడప గడపకు బీజేపీ'
- వర్షంలోనూ అందెల శ్రీరాములు పాదయాత్ర

3



## సిడిపిఓ కార్యాలయానికి తాళం వేసి నిరసన తెలిపిన అంగన్వాడీలు

తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ ఉద్యోగులు గురువారం షాద్ నగర్ పట్టణంలో సిడిపిఓ కార్యాలయానికి తాళం వేసి నిరసన తెలిపారు.

2



### ఆశలన్నీ తుక్కుగూడ 'విజయభేరి' సభపైనే

సిడబ్ల్యూసి సమావేశాలకు హైదరాబాద్ వేదిక కానుంది. అలాగే తుక్కుగూడ సభలో ఐదు గ్యారెంటీ సంక్షేమ పథకాలు సోనియా ప్రకటించడం ద్వారా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందన్న ఆశలో నాయకులు వున్నారు.రాష్ట్రానికి సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖార్గేలాంటి హేమాహేమీలు రాబోతున్నారని హైదరాబాద్ సమావేశాల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఒక కొత్త కళ వస్తుందని నాయకులు నమ్ముతున్నారు.సభను 10లక్షల మందితో నిర్వహించేందుకు టీపీసీసీ అన్ని ఏర్పాట్లు చేస్తుంది.ఈ నేపథ్యంలో తెలంగాణలో అధికారం సాధించాలన్న కాంగ్రెస్ ఆశ ఏ మేరకు నెరవేరుతుందో చూడాలి మరి.

# హస్తవాసి పనిచేసేనా !

## 'హస్తం'కు అధికారం చేజిక్కేనా

- డిక్లరేషన్ లతో ప్రజల చెంతకు.
- రాష్ట్రానికి రానున్న జాతీయనాయకత్వం.
- నాయకుల ఆశలన్నీ తుక్కుగూడ విజయభేరి సభపైనే.

**షాద్ నగర్,విశాలభారతి:** గతమేంతో ఘనచరిత్ర.. ఏకచత్రాధిపత్యంగా ఏలిన రోజులెన్నో.. మహా మహులను అక్కున చేర్చుకున్న "చేయి".. చక్రం తిప్పిన "హస్త"వాసిలు అనేకం.. ఎవరేమనుకున్నా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ. అయితేనేం కాలం కలిసిరాక.. అధికారానికి దూరం అయింది... ఇంటి పోరుతో గెలుపు రుచి మర్చిపోయింది..కాంగ్రెస్ ఇక కనుమరుగేననే పరిస్థితి నుంచి, పడి లేచిన కెరటంలా కోలుకుంది.అధినేతల పాదయాత్రలతో, అధికారం దిశగా అడుగులేస్తోంది. రాష్ట్రంలో గెలుపు రుచి కోసం తహతహలాడు తోంది. అధికార బీఆర్ఎస్ బలాన్ని తట్టుకొని, కాషాయ కదనోత్సాహాన్ని అడ్డుకొని, జయ దుందుభి మోగించాలని పట్టుదలతో దూసుకెళుతోంది.



## పోలీసుల కోసం మెగా హెల్త్‌క్యాంప్

### రాచకొండ సీపీ డీఎస్‌చౌహాన్

**ఎల్బీనగర్, విశాల భారతి:** పోలీసులు ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉంటూ విధులు నిర్వహించాలనే సంకల్పంతో ఫ్రీ మెడికల్ క్యాంప్స్ నిర్వహిస్తున్నామని రాచక రాచకొండ సీపీ డీఎస్‌చౌహాన్‌చెప్పారు. గురువారం కమిషనరేట్ లోని పోలీసు సిబ్బంది , వారి కుటుంబాల కు పని చేసే చోటనే జోన్ల ప్రకారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. మల్కాజ్‌గిరి జోన్‌లోని నేరేడ్‌మెట్‌లో డీసీపీ ఇందిర ఆధ్వర్యంలో.. అడిషనల్ డీసీపీ శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణలో గురువారం మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. శాంతిభద్రత, నేరవిభాగం, ట్రాఫిక్, సీపీ ఆఫీస్ సిబ్బంది ఈ సందర్భంగా డీసీపీ అడ్మిన్ ఇందిర మాట్లాడు తూ.. సీపీ డీఎస్‌చౌహాన్ ఆలోచనల మేరకు కమిషనరేట్ పరిధిలో పోలీసులకు, వారి కుటుంబ సభ్యులకు ఈ హెల్త్ క్యాంప్ చాలా ఉపయోగంగా ఉండాలని, అందరూ మెడికల్ క్యాంప్ లో పాల్గొని పరీక్షలు చేసుకొని తర్వాత ఏమైనా ప్రాబ్లమ్స్ ఉంటే ఆరోగ్య భద్రత కింద చికిత్స చేసుకోవచ్చని సీపీ చౌహాన్ సూచించారని చెప్పారు. ఈ హెల్త్ క్యాంప్ లో జెమ్ కేర్ పలోమి హాస్పిటల్, సౌజన్య డెంటల్, మాక్సివిజన్ హాస్పిటల్ డాక్టర్స్ పాల్గొన్నారు. పోలీస్ సిబ్బందికి బీపీ, షుగర్, డెంటల్, కంటి పరీక్షలు నిర్వహించారు. పాలోమి హాస్పిటల్ డాక్టర్ రాకేష్ కార్డియో, డాక్టర్ వరుణ్, ఆర్తో, డాక్టర్ రీటా అగర్వాల్, గైనకాలజిస్ట్, డాక్టర్ నవీన్ కుమార్, డాక్టర్ శ్రవణ్ , వెంకటేశ్, డీజీఎం, కౌశిక్, మంజ్రేకర్, శ్రావణ మార్కెటింగ్, సౌజన్య డెంటల్ హాస్పిటల్ డాక్టర్ లిఖిత, డాక్టర్ స్నిక్త, కిరణ్, మహేష్ రేవంత్ మార్కెటింగ్ యూనిట్ డాక్టర్ సరిత, ఎస్టేట్ ఆఫీసర్ ప్రమోద్ కుమార్, మట్టయ్య మరియు పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు భద్రా రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇదా మనం కోరుకున్న తెలంగాణ

- కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కొలువుల కోసం మళ్ళీ కొట్లాడాల్సివస్తుంది.
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి.
- బిజెపి చీఫ్ కిషన్ రెడ్డి అరెస్టుపై ఆగ్రహం



2




3

## కాంగ్రెస్ 'విజయభేరికి' కదిలి రావాలి

- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జయప్రకాశ్ రెడ్డి
- వెలదిగా వెళ్దాం.. సభను విజయవంతం చేద్దాం
- కాంగ్రెస్ నేత కాట శ్రీనివాస్ గౌడ్
- 'విజయభేరి'కి అరుణ్ గౌడ్ 'లక్ష' విరాళం

# ఇదా మనం కోరుకున్న తెలంగాణ

- కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కొలువుల కోసం మళ్ళీ కొట్లాడాల్సివస్తుంది.
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి.
- బిజెపి చీఫ్ కిషన్ రెడ్డి అరెస్టుపై ఆగ్రహం



**షాద్ నగర్, విశాలభారతి:** తెలంగాణ కొట్లాడి తెచ్చుకున్నదే నీళ్లు, నిధులు, నియామకాలకోసం అలాంటి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో తిరిగి కొలువుల కోసం మళ్ళీ కొట్లాడాల్సివస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం షాద్ నగర్ చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర మంత్రి, బిజెపి చీఫ్ కిషన్ రెడ్డి దీక్షను భగ్నం చేసి అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని అన్నారు.ఈ తొమ్మిదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయలేదని,నిరుద్యోగుల పట్ల ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని ప్రభుత్వ లోపాలను ఎత్తి చూపితే పోలీసులను పెట్టి అక్రమ అరెస్టులు చేయడం.దీక్షలను భంగం చేయడం లాంటి తప్పుడు పద్ధతులను ప్రభుత్వం అవలంబిస్తుందని అన్నారు.సీఎం కేసీఆర్ నిజాంకన్నా ఘోరంగా వ్యవహరిస్తున్నాడని ప్రతిపక్షాలను అణచివేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీక్ కారణంగా లక్షల మంది విద్యార్థులు రోడ్డున పడ్డారని, ప్రభుత్వం పథకం ప్రకారమే నిరుద్యోగులకు అన్యాయం చేస్తోందని కేసీఆర్ చేతగానితనం వల్లే పరీక్షా పేపర్లు లీక్ అయ్యాయని నిరుద్యోగ భృతి పేరుతో యువతను మోసం చేస్తున్నారంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలను పోలీసుల ద్వారా కట్టడి చేస్తే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా స్థానిక చౌరస్తాపై బిజెపి సీనియర్ నేతలు కక్కునూరు వెంకటేష్ గుప్తా, మల్చాలం మురళి, వంశీకృష్ణ ఎంకనోల్ల వెంకటేష్ తదితరులను బలవంతంగా పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.



# హస్తవాసి పనిచేసేనా

- "హస్తం"కు అధికారం చేజిక్కేనా
- డిక్లరేషన్ లతో ప్రజల చెంతకు.
- రాష్ట్రానికి రానున్న జాతీయనాయకత్వం.
- నాయకుల ఆశలన్నీ తుక్కుగూడ విజయభేరి సభపైనే.

**షాద్ నగర్,విశాలభారతి:**

గతమేంతో ఘనచరిత్ర.. ఏకచత్రాధిపత్యంగా ఏలిన రోజులెన్నో.. మహామహులను అక్కున చేర్చుకున్న "చేయి".. చక్రం తిప్పిన "హస్త"వాసిలు అనేకం.. ఎవరేమనుకున్నా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ. అయితేనేం కాలం కలిసి రాక.. అధికారానికి దూరం అయింది... ఇంటి పోరుతో గెలుపు రుచి మర్చిపోయింది..కాంగ్రెస్ ఇక కనుమరుగేననే పరిస్థితి నుంచి, పడిలేచిన కెరటంలా కోలుకుంది.అధినేతల పాదయాత్రలతో, అధికారం దిశగా అడుగులేస్తోంది. రాష్ట్రంలో గెలుపు రుచి కోసం తహతహలాడుతోంది. అధికార బీఆర్ఎస్ బలాన్ని తట్టుకొని, కాషాయ కదనోత్సాహాన్ని అడ్డుకొని, జయ దుందుభి మోగించాలని పట్టుదలతో దూసుకెళుతోంది.

**పూర్వ వైభవం కోసం తపన**

దాదాపు 10ఏళ్ళుగా అధికారంకు దూరమై పూర్వ వైభవం కోసం తపిస్తుంది."ప్రజా బలంతో మళ్లీ పై"చేయి" సాధించాలని ఉవ్విళ్లురుతుంది. తెలంగాణ ఇచ్చిన పార్టీగా 2014లో ప్రచారానికి వెళ్లి, ఆ ఎన్నికల్లో బొక్కబోర్లా పడింది. 2018లో సైతం ఓటమి తప్పలేదు. దాదాపు పదేళ్లుగా అధికారానికి దూరంగా ఉంటుంది. బలమైన క్యాడర్ ఉన్నా, నాయకత్వ లోపం శాపంలా మారింది. హేమాహేమీలు సైతం పార్టీని గాడిలో పెట్టలేకపోయారు. పేరు గొప్ప, ఊరు దిబ్బ పరిస్థితుల్లో పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క జరిపిన హత్ సే హత్ జోడో యాత్రలు రాష్ట్రకాంగ్రెస్ లో జవసత్వాలు నింపాయి. నేతలు, నాయకులు, కార్యకర్తల్లో హుషారు తెచ్చాయి. అక్కడి నుంచి హస్తం శ్రేణులు కొంత దూకుడు ప్రదర్శిస్తున్నాయి. కర్ణాటక విజయం కాస్త కాంగ్రెస్ పార్టీకి బూస్ట్ గా మారింది.

**డిక్లరేషన్ లతో ప్రజల చెంతకు**

అధికార బిఆర్ఎస్ సంక్షేమ పథకాలకు పోటీగా కొత్త సంక్షేమ పథకాలను ప్రకటిస్తూ డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేరువయ్యే ప్రయత్నం చేస్తుంది.

పార్టీ అగ్ర నాయకత్వమైన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే, మాణిక్ రావు ఠాకూర్ లతో సమావేశాలు ఏర్పాటు చేసి, హామీల జల్లులు కురిపిస్తుంది.కర్ణాటక ఎన్నికల్లో విజయం ఇక్కడ బూస్ట్ లా మారింది. అక్కడ ఇచ్చిన హామీలే ఇక్కడ ప్రకటిస్తున్నారు. రైతు నేస్తం రూ.15,000, రూ500లకే గ్యాస్ సిలిండర్, వికలాంగులు, వితంతువులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, వృద్ధులకు రూ.4000 పెన్షన్, రూ.2లక్షల వ్యవసాయ రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 2లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, రూ.4000 నిరుద్యోగ భృతి హామీలను విస్తృతంగా ప్రచారం చేస్తోంది. కరపత్రాల పంపిణీతో ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడింది.

కాంగ్రెస్ కు అడ్డుకట్ట వేసేందుకు బీఆర్ఎస్, బిజెపి ప్రయత్నాలు చేస్తున్నాయి. ఓట్ల చీలిక రాజకీయాలకు పాల్పడుతున్నాయి.

**ఆశలన్నీ తుక్కుగూడ "విజయభేరి" సభపైనే**

సిడబ్ల్యూసి సమావేశాలకు హైదరాబాద్ వేదిక కానుంది. అలాగే తుక్కుగూడ సభలో ఐదు గ్యారెంటీ సంక్షేమ పథకాలు సోనియా ప్రకటించడం ద్వారా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందన్న ఆశలో నాయకులు వున్నారు.రాష్ట్రానికి సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలాంటి హేమాహేమీలు రాబోతున్నారని హైదరాబాద్ సమావేశాల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఒక కొత్త కళ వస్తుందని నాయకులు నమ్ముతున్నారు.సభను 10లక్షల మందితో నిర్వహించేందుకు టీపీసీసీ అన్ని ఏర్పాట్లు చేస్తుంది. ఈ నేపథ్యంలో తెలంగాణలో అధికారం సాధించాలన్న కాంగ్రెస్ ఆశ ఏ మేరకు నెరవేరుతుందో చూడాలి మరి.







# ఎడ్ల పొలాల అమావాస్య ను రాష్ట్ర పండుగగా ప్రకటించాలి

- ట్యాంక్ బండ్ పై ఘనంగా ఎడ్ల పొలాల మాస, బొడ్డెమ్మ పండుగ సంబరాలు.
- వచ్చేయడాది ప్రభుత్వమే నిర్వహించాలి..
- మున్నూరు కాపు ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం..

**హైదరాబాద్,విశాల భారతి:** ఎడ్ల పొలాల అమావాస్య ను రాష్ట్ర పండుగగా ప్రకటించాలని మున్నూరు కాపు ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం కోరింది.గురువారం రాత్రి సంఘం ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్ పై ఎడ్ల పొలాల మాస బొడ్డెమ్మ పండుగ సంబరాలు ఘనంగా జరగాయి. ఈ సందర్భంగా ఎడ్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాల శ్రీనివాస్, యుగతులసి ఫౌండేషన్ చైర్మన్ శివకుమార్, పుట్టం పురుషోత్తం, కొండ దేవయ్య, దుర్గం రవీందర్, కార్పొరేటర్ కొంతం దీపిక హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపు జనాభా 40 లక్షలకు పైగా ఉందని, తెలంగాణ అంటేనే వ్యవసాయ ఆధారికా రాష్ట్రమని అన్నారు. తెలంగాణ లో మున్నూరు కాపు సామాజిక వర్గం వ్యవసాయ ఆధార కుటుంబాలు కాబట్టి పాడి పశువుల మీద కృతజ్ఞతతో ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ వేడుకలను గుర్తించి ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఎనుముల సత్యనారాయణ, వెంకట్ రావు, లక్ష్మీ ప్రసన్న, ఎనుముల రాజు,నాయకులు ఆర్మూర్ శ్రావణ్ కుమార్, రాజేష్, కొత్త లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆడపడుచులకు ప్రధాని మోడీ బొనాంజా

- పేదలకు 75 లక్షల 'ఉజ్వల' ఫ్రీ గ్యాస్ కనెక్షన్లు
- రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ ఆస్తులను కాపాడాలి
- కవితకు ఈడీ నోటీసులు.. బీజేపీకి సంబంధం లేదు
- ఆర్కేపురం డివిజన్ లో 'గడప గడపకు బీజేపీ'
- వర్షంలోనూ అందెల శ్రీరాములు పాదయాత్ర

**మహేశ్వరం, విశాల భారతి:** ప్రధాని నరేంద్రమోడీ ఆడపడుచులకు, పేద ఇంటి వారి వినాయకచవితి బొనాంజ ఇచ్చారని బీజేపీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు అన్నారు. గురువారం ఆర్కేపురం డివిజన్ లో కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి ఆధ్వర్యంలో 'ఇంటింటికీ బీజేపీ' కార్యక్రమంలో పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా అందెల శ్రీరాములు మాట్లాడుతూ... మహిళలకు దసరా, దీపావళి కానుకను ముందే కేంద్రం అందించిందన్నారు. వచ్చే మూడేండ్లకు ఉజ్వల స్కీమ్ కింద దేశంలో 75 లక్షల బీపీఎల్ కుటుంబాలకు ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్లు ఉచితంగా ఇవ్వనున్నారు. దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద 10 కోట్ల మందికిపైగా గ్యాస్ కనెక్షన్లు మోడీ ఇస్తుంటే, కనీసం రేషన్ కార్డులు ఇచ్చే పరిస్థితిలో తెలంగాణలో బీఆర్ఎస్ సర్కార్ లేదని విమర్శించారు. శ్రీరాములు యాదవ్. 2014 నుంచి సీఎం కేసీఆర్ ఎన్ని రేషన్ కార్డుల ఇచ్చారో చెప్పాలని అందెల డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ నిర్లక్ష్యం వల్ల లక్షల గ్యాస్ కనెక్షన్లు ఫ్రీగా పొందాల్సిన పేదలు పొందలేకపోవటం బాధాకరమన్నారు. ఇప్పటికే రూ.200 సబ్సిడీని గ్యాస్ బండపై కేంద్రం ఇచ్చిందని గుర్తు చేశారు. ఆర్టీసీ ఉద్యోగుల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని గవర్నర్ ఫైల్ పై సంతకం చేశారని అందెల శ్రీరాములు తెలిపారు. ఆర్టీసీ విలువైన భూములను కాపాడుకోవాలని ఉద్యోగులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధీరజ్ రెడ్డి, జిల్లా నాయకులు పిట్ట ఉపేందర్ రెడ్డి, ఆర్కేపురం, సరూర్నగర్ డివిజన్ అధ్యక్షుడు ముంతా రాములు, సిద్ధూ ముదిరాజ్, మహిళా మోర్చా నాయకురాళ్లు పాల్గొన్నారు.

**నలుదిక్కులా జనమే..**

ఉరకలెత్తే ఉత్సాహంతో 'అందెల' పాదయాత్ర అందెల శ్రీరాములు చేపట్టిన 'గడప గడపకు బీజేపీ' కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజల నుంచి భారీ స్పందన లభిస్తోంది. ఆర్కేపురం డివిజన్ కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ శ్రీరాములన్న కార్యక్రమంలో ఆడపడుచులు పాల్గొన్నారు. ప్రధాని మోడీజీ పాలనకు జనం నుంచి భారీ స్పందన లభిస్తోంది. ఏ కాలనీకి వెళ్లిన అపార్ట్ మెంట్స్ వాసులు శ్రీరాములు సహా రాధా ధీరజ్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధీరజ్ రెడ్డి, పిట్ట ఉపేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ముంతా రాములు, సిద్ధూ ముదిరాజ్, మహిళా మోర్చా నాయకురాళ్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# కాంగ్రెస్ 'విజయభేరికి' కదిలి రావాలి

- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జయప్రకాశ్ రెడ్డి
- వెలదిగా వెళ్దాం.. సభను విజయవంతం చేద్దాం
- కాంగ్రెస్ నేత కాట శ్రీనివాస్ గౌడ్
- 'విజయభేరి'కి అరుణ్ గౌడ్ 'లక్ష' విరాళం



**పటాన్ చెరువిశాలభారతి :** ఈ నెల 17న హైదరాబాద్ తుక్కుగూడలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే విజయభేరి సభకు భారీగా కదిలి రావాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, సంగారెడ్డి ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్ రెడ్డి (జగ్గారెడ్డి) కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో రామచంద్రాపురం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం విజయభేరి సభా సన్నాహక సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు పాల్గొన్న ఈ సమావేశానికి జయప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ హాజరయ్యే విజయభేరి సభకు పటాన్ చెరు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను, ప్రజలను భారీ సంఖ్యలో తరలించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి జన సమీకరించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ విజయభేరి కార్యక్రమం ఇంచార్జ్, ఎమ్మెల్యే జయప్రకాష్ రెడ్డి సూచనలు పాటిస్తూ నియోజకవర్గం నుండి సభకు పార్టీ శ్రేణులు ప్రజలను భారీ సంఖ్యలో తరలిస్తామని చెప్పారు. విజయభేరి సభకు నియోజకవర్గంలో నలుమూలల నుండి వేలాదిగా తరలిరావాలని ఆయన కోరారు. సభ విజయవంతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాట శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. మాజీ కార్పొరేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎం.సపాన దేవ్ మాట్లాడుతూ పటాన్ చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని చెప్పారు. సమన్వయంతో పని చేస్తే విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. విజయభేరి సభకు భారీ సంఖ్యలో తరలి వెళ్లి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఆయన చెప్పారు.

**విజయభేరి సభకు అరుణ్ గౌడ్ 'లక్ష' విరాళం..**
తెల్లాపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అరుణ్ గౌడ్ విజయభేరి సభ కోసం తన వంతుగా లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. రామచంద్రపురం పట్టణంలో నిర్వహించిన విజయభేరి సన్నాక సమావేశంలో ఎమ్మెల్యే జగ్గారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ కు అరుణ్ గౌడ్ లక్ష రూపాయలు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు అందరూ అభినందించారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కో ఆర్డినేటర్ శ్యామ్ గౌడ్, పీసీసీ మెంబెర్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, ఓబీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు నవీన్ గౌడ్, మండల ప్రెసిడెంట్లు సుధాకర్ గౌడ్, వడ్డె క్రిష్ణ, పుట్ట నర్సింగ్, టౌన్ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి, మున్సిపాలిటీ ప్రెసిడెంట్లు శశిధర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, సి. ప్రభాకర్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్లు ఈశ్వర్ సింగ్, శ్రీనివాస్, స్టేట్ ఎస్సి సెల్ ప్రెసిడెంట్ నరసింహ, సంగారెడ్డి జిల్లా మైనారిటీ ప్రెసిడెంట్ హబీబ్ జానీ, సంగారెడ్డి జిల్లా ఎస్సి సెల్ ప్రెసిడెంట్ యాదగిరి, అసెంబ్లీ ఎస్సి సెల్ ప్రెసిడెంట్ మహేష్, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ అధ్యక్షులు, కె.ఎస్.జి యువసేన సభ్యులు పాల్గొన్నారు.



# శ్రీనన్న పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయం

**మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందికంటి శ్రీధర్**

**అల్వాల్, విశాలభారతి:** కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జీడి శ్రీనివాస్ గౌడ్ సంతాప సభ గురువారం మల్కాజ్ గిరిలోని గాంధీ పార్క్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందికంటి శ్రీధర్ పాల్గొని శ్రీనివాస్ కు సంతాప వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనన్న పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన మరణం పార్టీకి తీరని నష్టం ముఖ్యంగా ఆ కుటుంబానికి తీరని లోటు, ధైర్యంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు వాసవోని శ్రీనివాస్ గౌడ్, మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రావణ్ గారు, మండల రాధాకృష్ణ, పిట్టల శ్రీనివాస్, ఉమేష్ సింగ్, గుత్తి రామచందర్, వినోద్ యాదవ్, సానాది శంకర్, మహమ్మద్ అలీ, వంశీ ముదిరాజ్, ఎంఆర్ శ్రీనివాస్ యాదవ్, చాకో, రెబ్బ వాసు, కె రాములు, విటల్, రాజేష్ గౌడ్, సూర్య ప్రకాష్, వి ప్రవీణ్, బి కే శ్రీనివాస్, మహేందర్ గౌడ్, నరేందర్ గౌడ్, శ్యామ్, గౌస్, నాగేష్ గౌడ్, డోలి రమేష్, సూర్యప్రకాష్ రెడ్డి, పవన్, శ్రీనివాస్, సీఎం యాదగిరి, ఆశ, రోజా రమణి, వీనస్ మేరీ, నవనీత, మాధవి, నిర్మల, భాగ్యమ్మ, యశోద తదితరులు పాల్గొన్నారు.





# డాక్టర్ కల్పనా కాంటేపై చర్యలు తీసుకోవాలి

**టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ముజీబ్ హుసేనీ**

**విశాల భారతి, హైదరాబాద్:** స్టేట్ హెల్త్ డైక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ కు టీఎన్జీవో తరపున దరఖాస్తు చేసినా.. డాక్టర్ కల్పనా కాంటే పై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం జరుగుతోందని, త్వరగా చర్యలు తీసుకోవాలని, ఆమె వేధింపులు ఉద్యోగులు తట్టుకోలేకపోతున్నారని టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్ఎం హుసేనీ ముజీబ్ అన్నారు. టీఎన్జీవో ఆధ్వర్యంలో గురువారం ఎస్టీసీడీ టీసీయూ యూనిట్ లో మధ్యాహ్నం ఒక గంట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ముజీబ్ మాట్లాడుతూ డాక్టర్ కల్పనా కాంటే గతంలో కామారెడ్డి నుంచి కూడా ఇలాంటి చర్యల వలన టీఎన్జీవో యూనియన్ అభ్యర్ధన మేరకు కలెక్టర్ సూచనలకు హైదరాబాద్ బదిలీ అయ్యిందన్నారు. అయినా ఆమెలో ఏ మార్పు లేదని రెండు నెలల కింద ఆమెపై అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పుష్పను ఎంక్వయిరీ ఆఫీసర్ గా నియమిస్తే ఆమెపై రిపోర్ట్ ప్రభుత్వానికి పంపించిందన్నారు. ఉద్యోగులకు సరైన సమయంలో ఇంక్రిమెంట్, బస్‌పాస్‌పై కూడా సంతకం చేయక పోవడంతో ఉద్యోగుల ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోకపోతే మరో ఆరు రోజులు మధ్యాహ్న భోజన సమయంలో నిరసన ఉంటుందని , తదుపరి కార్యాచరణ ఏడో రోజు వెలబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్. విక్రమ్ కుమార్, అసోసియేటర్ అధ్యక్షుడు కేఆర్ రాజ్ కుమార్, సభ్యులు ఉమర్ ఖాన్, నరేష్ కుమార్, మొహమ్మద్ అబ్దుల్ ముజీబ్, ఖాలీద్ అహ్మద్, బొల్లిగిద్ద శంకర్, వైదీక్ శాస్త్ర, గీత, శ్రీధర్ నాయుడు, ముఖీం ఖురైషి మరియు వివిధ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.




# సుప్రీంకోర్టు తీర్పు అమలు చేయని ప్రభుత్వంపై కేసులు పెట్టాలి

- సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు
- అంగన్వాడిల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలి
- అంగన్వాడీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి 26 వేల వేతనం ఇవ్వాలి

**పటాన్ చెరువిశాలభారతి:** సుప్రీంకోర్టు తీర్పు అమలు చేయని రాష్ట్ర ప్రభుత్వంపై కేసులు పెట్టాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు అన్నారు. అంగన్వాడిల సమస్యల సాధన కోసం చేస్తున్న సమ్మె నాలుగో రోజుకు చేరుకుంది. గురువారం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా పట్టణంలోని సిడిపివో కార్యాలయంలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 70 వేల మంది అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ఉన్నారని అన్నారు. గత 40 సంవత్సరాలుగా పనిచేస్తున్న కనీస వేతనానికి నోచుకోలేదన్నారు. సమ్మె డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర ప్రభుత్వానికి 14 రోజు సమ్మె నోటీస్ ఇచ్చి, తప్పని పరిస్థితుల్లో సమ్మెకు దిగిన విషయాని గుర్తుచేశారు. కార్మిక చట్టాల ప్రకారం ప్రజాస్వామ్య బద్ధంగా అంగన్వాడీలు సమ్మె చేస్తున్నారని, అధికారులు సెంటర్స్ తాళాలు పగులగొట్టి, టీచర్లను హెల్పర్లను భయ బ్రాంతులకు గురిచేస్తున్నారని తెలిపారు. 1972 గ్రాటు వీటి చట్టం ప్రకారం ,సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చెల్లించాలన్నారు. పర్మినెంట్ చేయడంతో పాటు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు 10 లక్షలు, అయాలకూ 5లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జాయింట్ యాక్షన్ కమిటీతో వెంటనే చర్చలు జరపాలని లేని పక్షంలో చలో కలెక్టరేట్, హైదరాబాద్ కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు, జిల్లా ఉపాధ్యక్షులు బి. నాగేశ్వరరావు, కోశాధికారి నర్సింహారెడ్డి, పటాన్ చెరు, రామచంద్రపురం, అమీన్ పూర్, జిన్నారం, కంది మండలాల టీచర్లు యేసుమని, కల్పన, నాగలక్ష్మి, రాణి, జమున పాల్గొన్నారు.





# సిడిపిఓ కార్యాలయానికి తాళం వేసి నిరసన తెలిపిన అంగన్వాడీలు

- **అంగన్వాడీ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి.**
- **సమస్యలు వెంటనే పరిష్కరించండి**
- **సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎన్.రాజు.**

**షాద్ నగర్,విశాలభారతి:** తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ ఉద్యోగులు గురువారం షాద్ నగర్ పట్టణంలో సిడిపిఓ కార్యాలయానికి తాళం వేసి నిరసన తెలిపారు.
సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిఐటియు, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్, మినీ టీచర్స్, సమ్మె నాలుగో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎన్. రాజు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలోని అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యుటీ చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.10 లక్షలు, హెల్పర్లకు రూ.5 లక్షలు చెల్లించాలని, వేతనంలో సగం పెన్షన్ నిర్ణయించాలన్నారు. అదేవిధంగా రిటైర్మెంట్ వయస్సు 60 సంవత్సరాలు నిర్ణయించాలని, ప్రమాద బీమా సౌకర్యం రూ. 5 లక్షలు చెల్లించాలన్నారు.గత నిబంధనల ప్రకారం ఎస్ఎస్సి అర్హత ఉన్న హెల్పర్లకు ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని, సీనియారిటీని బట్టి వేతనంలో వ్యత్యాసం ఉండాలి. ఇంక్రిమెంట్ సౌకర్యం కల్పించాలి. బిఎల్ డ్యూటీలు రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు.
ఐసిడిఎస్ కు సంబంధంలేని పనులను చేయించకూడదని,మినీ అంగన్వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా గుర్తిస్తూ ప్రకటించిన సర్క్యులర్ ను వెంటనే జారీ చేయాలన్నారు. 2018 అక్టోబర్ లో కేంద్రం పెంచిన వేతనం అంగన్ వాడీ టీచర్లకు రూ. 1,500లు, హెల్పర్లకు రూ.750 లు, మినీ వర్కర్లకు రూ.1,250 లు రాష్ట్ర ప్రభుత్వం ఎరియర్స్ తో సహా చెల్లించాలని 2017 నుండి టిఎ, డిఎ, ఇంక్రిమెంట్, ఇన్చార్జ్ అలవెన్స్ బకాయిలు మొత్తం చెల్లించాలి. దీనికి సరిపడా బడ్జెట్ను వెంటనే రిలీజ్ చేయాలి.ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి.
ఈ సమస్య పరిష్కార కోసం తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు నరసింహారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీను నాయక్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి. సాయిబాబు, బి కే ఎం యు జిల్లా కార్యదర్శి బుద్ధుల జంగయ్య, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ నాయక్, అంగన్వాడి టీచర్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు జయమ్మ, ఊర్మిళ, జయ గౌడ్, నాగజ్యోతి, పద్మ , పుష్ప, రత్నమ్మ, ఇందిరా, తులసి, నిర్మల, మమత, భారతమ్మ చంద్రకళ, మల్లేశ్వరి, సంగీత, శారద, వీణ, మంజుల, గిరిజ తదితరులు పాల్గొన్నారు.



# మేడిపల్లి నూతన సిఐకి శుభాకాంక్షలు తెలిపిన తుంగతుర్తి రవి

**మేడిపల్లి,విశాలభారతి:** మేడిపల్లి పోలీస్ స్టేషన్ కు నూతన సీఐ గా బాధ్యతలు తీసుకున్న సైదులు నీ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి. ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి. సీనియర్ నాయకులు నాదం గౌడ్ ,జంగా చారి, సురేందర్ రెడ్డి. శ్రీలత బద్రు నాయక్ ,ఉప్పరి ఉదయ్ ,పంగ రాజు ,సైదా నాయక్ రంగన్న గౌడ్ ,ఉదయ్ గౌడ్ ,శరత్ గౌడ్ మురళీధర్ గౌడ్ ,మనీ, సుమన్ నాయక్ ,అంజిరెడ్డి, మహేష్ గౌడ్ శేషు గౌడ్ హరీష్ యూత్ కాంగ్రెస్ నాయకులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ మేనిఫెస్టోలో 50%బీసీ రిజర్వేషన్లు పెట్టాలి

- **శ్రీధర్ బాబును కలిసిన బీసీ నాయకులు.**
- **బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు నీరడీ భూపేష్ సాగర్.**



**హైదరాబాద్,విశాల భారతి:** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో సోనియాగాంధీ ప్రకటించే మేనిఫెస్టోలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు నీరడీ భూపేష్ సాగర్ కోరారు. ఈ మేరకు గురువారం గాంధీభవన్లో మేనిఫెస్టో చైర్మన్ దుద్దిల్ల శ్రీధర్ బాబును కలిసి ఈ అంశాన్ని పెట్టాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం నేతలతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17న జరిగే కాంగ్రెస్ విజయభేరి సభకు సోనియాగాంధీ వస్తున్నందున బీసీ సమస్యలు, కాంగ్రెస్ పార్టీ బీసీ అభ్యర్థులను అత్యధికంగా కేటాయించి, బీసీ అభ్యర్థి ముఖ్యమంత్రి ప్రకటించే విధంగా కృషి చేయాలని శ్రీధర్ బాబును కోరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కోట్ల శ్రీనివాస్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.



# రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ రైజ్ చేయాలి

- **స్వరాష్ట్రం లో పోరాటాలు తప్పలేదు.**
- **భద్రత లేని ఉద్యోగాలు మాకొద్దు**
- **నీ కొడుకు కూతురే కాదు మేము కూడా తెలంగాణ బిడ్డలమే**

**మేడ్చల్,విశాలభారతి:** మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టరేట్ కార్యాలయం ఎదుట గత 15 రోజులుగా రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగులు ధర్నా నిర్వహిస్తున్న ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకున్న పాపాన పోలేదు. తెలంగాణ రాకముందు కేసీఆర్ మన తెలంగాణను మనం సాధించుకుంటే ఒక్క కాంట్రాక్టు ఉద్యోగి కూడా ఉండదు అందరిని ప్రభుత్వంలో విలీనం చేసే బాధ్యతను నేనే తీసుకుంటాను అని చెప్పి నేడు విస్మరించారని అన్నారు. గత 18 సంవత్సరాలుగా ప్రైవేటు కాంట్రాక్టు వర్కర్లుగా ఉద్యోగాలు చేస్తున్నామని వేతనాలు కూడా చాలీచాలక ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికి ఎలాంటి దయ జాలి లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి ఇప్పటికైనా మమ్మల్ని రెగ్యులర్ రైజ్ చేసి ప్రభుత్వ ఉద్యోగులలాగే అన్ని వసతులు అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ధర్మసమాజ్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి రాజ్ కమల్ మహారాజ్ వీరికి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో హరినాథ్ మహారాజ్ ,(మేడ్చల్ మండలం) వివేక్, (మేడిపల్లి మండలం) శివకుమార్, (ఉప్పల్ మండలం) గణేష్ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఆర్టీసీ బస్సు ఢీ కొట్టడంతో అక్కడికక్కడే వ్యక్తి మృతి

**మేడ్చల్,విశాలభారతి:** మూడు చింతలపల్లి మండలంలోని నారాయణపూర్ వద్ద ఆర్టీసీ బస్సు బైక్ ను ఢీ కొట్టిన ఘటనలో ద్విచక్ర వాహనం నడిపిస్తున్న వ్యక్తి అక్కడికి అక్కడే మృతి చెందిన సంఘటన తుర్కపల్లి జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది.స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి జిల్లా బొమ్మలరామారం మండలం బోయిన్ పల్లి తండాకు చెందిన కేతావత్ రాములు (47) వయస్సు రోజువారి కూలి పని చేసుకుంటూ జీవనం గడుపుతున్నాడు కొల్తూరు లోని మామిడి తోటలో పనిచేశాడు కూలీ డబ్బుల కోసం ఉదయం బోయిన్ పల్లి నుంచి కొల్తూరు వైపు వస్తుండగా కొల్తూర్ నారాయణపూర్ మధ్య మార్గంలో ఆర్టీసీ బస్సు అతివేగంగా వచ్చి బైక్ నడుపుతున్న రాములును ఢీకొట్టడంతో తలకు బలమైన తీవ్రగాయాలు కావడంతో రాములు అక్కడికక్కడే మృతి చెందాడు విషయం తెలుసుకున్న మృతుడి కుటుంబికులు,గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి న్యాయం చేయాలని ధర్నా చేశారు మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు



# ఎన్ఈపి 2020 ని వ్యతిరేఖిద్దాం

**ఓయూ స్కాలర్ ఆజాద్**

**హైదరాబాద్,విశాలభారతి:** హైదరాబాద్ లోని సోమజిగూడా ప్రెస్ క్లబ్ లో అల్ ఇండియా యూనివర్సిటీ విద్యార్థులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓయూ పరిశోధన విద్యార్థి ఆజాద్ మాట్లాడుతూ నవంబర్ 18,19 న హైదరాబాద్ లో అల్ ఇండియా యూనివర్సిటీ స్టూడెంట్ కాన్ఫరెన్స్ ను విజయవంతం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అల్ ఇండియా స్థాయి నూతన ఎడ్యుకేషన్ పాలసీ ని వ్యతిరేకిస్తూ విద్యార్థి ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎస్సి,ఎస్టీ బడుగు బలహీన వర్గాల పిల్లలకు విద్యను దూరం చేసేందుకు నూతన విద్యా విధానం తీసుకువచ్చిందన్నారు. యూనివర్సిటీలోని కొనసాగుతున్న వివక్షపై విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ లతో పాటు అల్ ఇండియా పరిధిలోని యూనివర్సిటీల విద్యార్థులు మోహన్ రాజు, గోపినాథ్, యాదగిరి, కరికే మహేష్, ఆవుల నాగరాజు, శ్రవణ్,నవీన్ ,మున్నా గణేష్, సుశీల్ (ఢిల్లీ),తాతగ్త (వెస్ట్ బెంగాల్),రిజాజ్ (కేరళ),సంజు (మహారాష్ట్ర) నీలేష్ (రాజస్తాన్) తదితరులు పాల్గొన్నారు.



# బాధితులకు సెల్ ఫోన్ ల అప్పగింత

**షాద్ నగర్, విశాలభారతి:**షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన వ్యక్తుల సెల్ ఫోన్ లు పోగా బాధితులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. 10 సెల్ ఫోన్ లను ఎస్ఐ వరప్రసాద్, సిబ్బంది రికవరీ చేసి గురువారం కేశంపేట పోలీస్ స్టేషన్ లో బాధితుల కు అందజేశారు.దీంతో బాధితులు ఎస్ఐ వరప్రసాద్, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ వరప్రసాద్ మాట్లాడుతూ ఎవరివైనా సెల్ ఫోన్ లు దొంగలించబడ్డ, ఎక్కడైనా పోగొట్టుకున్న నేరుగా వచ్చి పోలీస్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లయితే సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ ద్వారా గుర్తించి బాధితులకు ఫోన్ అప్పజెప్పడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో కొత్తపేట ఎంపీటీసీ పసుల మల్లేష్ యాదవ్, సాజీద్, సిబ్బంది పాల్గొన్నారు.

# పబ్లిసిటీ అండ్ బ్రాండింగ్ కమిటీ కన్వీనర్ గా రఘునాథ్ యాదవ్ నియామకం



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** సెప్టెంబర్ 16,17న హైదరాబాద్ లో జరగబోయే కాంగ్రెస్ పార్టీ (సిడబ్ల్యూసి) సమావేశాలకు, విజయ భేరి సభకు పబ్లిసిటీ అండ్ బ్రాండింగ్ కమిటీ కన్వీనర్ గా శేరిలింగంపల్లి యువ నేత, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మారబోయిన రఘునాథ్ యాదవ్ నియమించారు. ఈ సందర్భంగా రఘునాథ్ యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ నాయకత్వానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అందరిని కలుపుకొని ముందుకు సాగుతానున్నారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా తన వంతు ప్రయత్నం చేస్తానని అన్నారు.

# 9వ రోజు సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

- **నిరుపేదలకు నిస్వార్థంతో సేవ చేయడం ఆ భగవంతుడు మాకు కల్పించిన వరం**
- **మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్.**



**శేరిలింగంపల్లి, విశాలభారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకి ఏ కష్టం,నష్టం వచ్చినా బిక్షపతి యాదవ్ ఉన్నాడని మర్చిపోవద్దని సందయ్య మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ శాసనసభ్యులు మారబోయిన బిక్షపతి యాదవ్ అన్నారు.గురువారం ఆల్విన్ కాలనీ డివిజన్ శ్రీతులసి నగర్, లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు శిబిరాన్ని ట్రస్ట్ చైర్మన్ బిక్షపతి యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లమ్మ బండ పరిసర ప్రాంతాలలో నివసించే ప్రజలు కాయ,కష్టం చేసుకుంటూ జీవనోపాధి పొందుతూ వారికి వచ్చిన ఆదాయంలో కుటుంబాన్ని పోషించుకుంటున్నారని అనుకోకుండా పెద్ద రోగం వస్తే ఆదుకోవడానికి ఈ ప్రభుత్వాలు సిద్ధంగా లేవు కానీ సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఈ పేద ప్రజల కోసం సేవ చేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు.మీకు ఏ కష్టం,నష్టం వచ్చినా,ఆదుకోవడానికి ఈ బిక్షపతి యాదవ్ ఉన్నాడని మర్చిపోవద్దని ప్రజలను కోరారు.అధికారం ఉన్నా లేకున్నా పేదల పక్షాన నిలబడమే తన తాపత్రాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాధవరం కాంతా రావు,సురభి రవీందర్రావు,రామరాజు, నరసింహ చారి,కుమార్ యాదవ్,కమలాకర్ రెడ్డి, యాదవ రెడ్డి,ఎత్తరి రమేష్, సందీప్ గౌడ్,కృష్ణ గౌడ్, రవీందర్ రెడ్డి ,రామ్ రెడ్డి, నర్సింగ్ రావుభాస్కర్ రెడ్డి, రాహుల్,శ్రీనివాస్, రాజు,స్వప్న, మనిషా,సైదమ్మ,తదితరులు పాల్గొన్నారు.





# ఐఐసీటీని సందర్శించిన గీతం ఫార్మసీ విద్యార్థులు

**పటాన్‌చెరు,విశాలభారతి:** గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలోని ఎం.ఫార్మసీ, బి.ఫార్మసీ విద్యార్థుల బృందం గురువారం తార్నాకలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) ని సందర్శించింది. అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ పి.హైమ, డాక్టర్ పి.గోపీనాథ్ నేతృత్వంలో విద్యార్థుల బృందం మనదేశంతో పాటు దక్షిణాసియాలోనే జాతీయ మోల్ బ్యాంక్ ను కలిగి ఉన్న తొలి ఇన్స్టిట్యూట్ గా ప్రసిద్ధి చెందిన సీఎస్ఐఆర్ఐఐసీటీని సందర్శించింది. ఇక్కడ 16 మిలియన్ల అణువులను ఘన, ద్రవ రూపాలలో మైనస్ 20 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత వద్ద, క్రయోజెనిక్ పరిస్థితులను ఉపయోగించి నిల్వ చేయగల సామర్థ్యం ఉంది. కరోనా వైరస్ మహమ్మారి సమయంలో కోవాక్సిన్ ను కనుగొనడంతో పాటు ఎయిడ్స్ చికిత్స కోసం ఔషధాల అభివృద్ధితో ఐఐసీటీ గణనీయమైన కృషి చేసిన విషయం విదితమే. ఈ సందర్భంగా గీతం ఫార్మసీ విద్యార్థులు గౌరవనీయ శాస్త్రవేత్తలు డాక్టర్ సి.రామకృష్ణ, డాక్టర్ నవీన్ లతో సంభాషించారు. సీహార్స్ మెషిన్, కన్ఫోకల్ మైక్రోస్కోప్, ఫ్లో సైట్రోమీటర్, సెల్ కల్చర్ ల్యాబ్, వెట్ ల్యాబ్, ఎనలిటికల్లా బొరేటరీలతో సహా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వివిధ ప్రయోగశాలలను కూడా విద్యార్థి బృందం సందర్శించి, వాటి పనితీరు గురించి తెలుసుకున్నారు.ఐఐసీటీ సందర్శన విద్యార్థుల కెరీర్ అవకాశాలకు ఉపయోగపడడమే గాక, నుంచి సమాచారాన్ని తెలుసుకుని ప్రేరణ పొందేందుకు, ఆచరణాత్మక అభ్యాసంతో పాటు వృత్తిపరమైన అభివృద్ధికి ఉపకరించింది. అత్యాధునిక పరిశోధన, సాంకేతికలను ప్రత్యక్షంగా చూడడంతో పాటు ఆయా ప్రయోగశాలలను పనితీరును స్వయంగా పరిశీలించారు. ఫార్మాస్యూటికల్ అధ్యయనాలలో వర్ధమాన ఫార్మసిస్టులు మరింత శ్రేష్ఠతను కొనసాగించడానికి ఇది దోహపడుతుందడనంలో అతిశయోక్తి లేదు. ఇంత మంచి అవశాకాన్ని గీతం విద్యార్థులకు కల్పించిన సీఎస్ఐఆర్ఐఐసీటీకి గీతం అధ్యాపకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

**ఇక్రిశాట్ సందర్శన..**

మరో బృందం ఫార్మసీ విద్యార్థులు ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇక్రిశాట్ ను సందర్శించి, ప్రపంచ ఆహారోత్పత్తిని మెరుగుపరచడానికి ఇక్రిశాట్ చేపట్టిన అత్యాధునిక పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. తృణధాన్యాలతో పాటు ఆహార ధాన్యాల దిగుబడిని పెంచడానికి ఇక్రిశాట్ అమలు చేసిన వ్యూహాలను క్షేత్ర పర్యటనలో పరిశీలించారు. ఈ పర్యటన ఆసాంతం ఉత్తేజకరంగా సాగడంతో పాటు వ్యవసాయ నమూనాల పనితీరు గురించి విద్యార్థులు ప్రత్యక్ష జ్ఞానాన్ని పొందారు.

# సామాజిక చైతన్యానికి ప్రతీక కాళోజీ



**సెంట్రల్ వర్సిటీ తెలుగు శాఖ ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు**



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** సామాజిక చైతన్యానికి, ఉద్యమానికి ప్రతీక కాళోజీ నారాయణరావు అని వక్తలు అభిప్రాయపడ్డారు. తెలుగు శాఖ, హెచ్ సియు ఆధ్వర్యంలో గురువారం నాడు కాళోజీ నారాయణరావు జయంతోత్సవాన్ని తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. సెప్టెంబర్ 9 వతేదీన పుట్టిన కాళోజీ జయంతిని ఆరోజు తెలుగు శాఖ అధ్యాపకులు వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో వక్తలుగా పాల్గొనడం వల్ల జరుపుకోలేకపోయామని అందువల్ల నేడు జరుపుకుంటున్నామని శాఖాధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ప్రముఖ సాహితీ విమర్శకులు ఆచార్య పిల్లలమర్రి రాములు ముఖ్యవక్తగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రాంతంలో తెలుగు భాషా చైతన్యాన్ని పెంపొందించడంలో కాళోజీ నారాయణరావు పాత్ర చిరస్మరణీయమైందని ఆచార్య పిల్లలమర్రి రాములు అన్నారు. చిన్ననాటి నుంచి కాళోజీ తిరుగుబాటు లక్షణాలు ఉన్నవారనీ, నిజామ్ కాలంలో తెలుగు భాష, తెలుగు వాళ్ళందరికోసం కాళోజీ పోరాడారని, దానిలో భాగంగానే విశాలాంధ్ర ఉద్యమాన్ని, హైదరాబాద్ రాజధానికావాలనడాన్నీ చూడాలన్నారు. తర్వాత తెలంగాణ, రాయలసీమ, ఆంధ్ర ప్రాంతాలలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని 1969 ఉద్యమంలో ఎత్తి చూపించారని ఆచార్య పిల్లలమర్రి రాములు అన్నారు. కాళోజి భాషాప్రయోగాలను, వాటిలోని ఔచిత్యాన్ని సోదాహరణంగా వివరించారు. ఈ సమావేశానికి డా.భూక్యా తిరుపతి స్వాగతం పలుకగా, ఆచార్య డి.విజయలక్ష్మి వందన సమర్పణ చేశారు. ఈ సమావేశంలో ఆచార్య ఎం.గోనానాయక్, డా.భూక్యాతిరుపతి, డా.బాణాల భుజంగరెడ్డి, డా.డి.విజయకుమారి, డా.శంకర్ అనంత, డా.రాగ్యా నాయక్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



# పండుగలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

**మియాపూర్ ఏసిపి నరసింహారావు, ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మియాపూర్ ఏసిపి నరసింహ రావు తెలిపారు. వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం హాఫీజ్ పెట్ లోని ఫ్రెండ్స్ ఫంక్షన్ హాల్ లో స్థానికులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి నరసింహారావు, మియాపూర్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్ లు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరూ ఒకరినొకరు సహకరించుకుంటూ ప్రశాంతంగా పండుగలు నిర్వహించుకోవాలని కోరారు. వినాయక చవితి నిమజ్జనం సందర్భంగా ఇలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులతో పాటు,డిఐ కాంతారెడ్డి, ఎస్ఐలు జగదీష్,వెంకటేశ్వర్లు, రాజు,దశరథ్,మీనా,పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.





# భావితరాల భవిష్యత్తు కోసమే హరితహారం

**అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి**

**పటాన్ చెరువిశాలభారతి :** భావితరాల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ హరితహారం కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన తొమ్మిదో విడత హరితహారంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై విజయవంతం చేయాలని ఆయన కోరారు. గురువారం మున్సిపల్ పరిధిలోని 24వ వార్డు రాఘవేంద్ర కాలనీ, 12వ వార్డు జయలక్ష్మి నగర్ కాలనీ, 10వ వార్డ్ సాయి కాలనీ,9వ వార్డ్ ఐటి డబ్ల్యూ సిగ్నోడ్ కాలనీలో స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రజలకు మున్సిపల్ చైర్మన్ టిపిఆర్ మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత తొమ్మిది సంవత్సరాలుగా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో హరితహారం కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించడంతో పాటు.. ఖాళీ స్థలాలు పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలు పెంచాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ వ్యాప్తంగా ప్రతి కాలనీలో హరితహారం కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల్లో, కౌన్సిలర్లు కల్పన ఉపేందర్ రెడ్డి, బోయిని బాలమణి బాలరాజు, ప్రమోద్ రెడ్డి, కొల్లూరి మల్లేష్, కవిత శ్రీనివాస్ రెడ్డి, యూసుఫ్ కోఆప్షన్స్ సభ్యులు యునుస్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దాస్ యాదవ్, శేఖర్, చౌటకూరి మైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పార్లమెంట్ సమావేశాలలో ఎస్సి వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలి

**ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు చిర్ర శ్రీను**

**షాద్ నగర్, విశాలభారతి:** పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలలో ఎస్సి వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు చిర్ర శ్రీను డిమాండ్ చేశారు. ఎస్సి వర్గీకరణ బిల్లుకు ఈ పార్లమెంటు సమావేశాల్లోనే చట్ట బద్ధత కల్పించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు రెండవ రోజు దీక్ష కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వందరోజుల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించి మాదిగలకు న్యాయం చేస్తామని ప్రలోభాలు పలికి మాట తప్పి మాదిగలను నమ్మించి గొంతు కోసే విధంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు.ఇప్పటికైనా మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుని ఈనెల 18 నుండి జరగబోయే పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించి న్యాయం చేయాలని కోరారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా వర్గీకరణ బిల్లు పార్లమెంటులో చట్టబద్ధత కల్పించే విధంగా మా ఆందోళన కార్యక్రమాలు ఉంటాయని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చిన్న మల్లయ్య, జె.నరసింహులు, రామచంద్రయ్య, డి.రాములు, జివ్వ కృష్ణయ్య, డప్పు పెంటయ్య, చిర్ర రామచంద్రయ్య, చిర్ర మహేష్, సాయిలు, టి.యాదయ్య, చంద్రయ్య, శ్రీకృష్ణయ్య, డి.శేఖర్, ఎడ్ల శేఖర్, కృష్ణయ్య, క్రిష్టయ్యతదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ హామీలు నెరవేర్చే వరకు నిరసన

**బొల్లారం బిజెపి అధ్యక్షుడు ఆనంద్ కృష్ణారెడ్డి**

**జిన్నారం, విశాల భారతి:** ప్రభుత్వ హామీలు నెరవేరేవరకు నిరసన కార్యక్రమాలు చేపడతామని బొల్లారం బిజెపి అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి అన్నారు. గురువారం నాడు రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఇందిరా పార్క్ వద్ద చేస్తున్న నిరాహార దీక్షను పోలీసులు భగ్నం చేసి నిరాహారదీక్ష చేయకుండా ఆపారు. రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు, సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు నరేందర్ రెడ్డి పిలుపుమేరకు బొల్లారం గాంధీ బొమ్మ సెంటర్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చనందుకు నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీకాంత్ యాదవ్, సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సరితా రెడ్డి, ప్రధాన కార్యదర్శి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# సమాజానికి చేసిన సేవలను ప్రధాని గుర్తించిరు

- కొవ్వొత్తుల కరిగిపోయినం
- పీఎం విశ్వకర్మ కౌశల్ యోజన పథకం పెట్టడం సంతోషకరం.
- బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి

**హైదరాబాద్,విశాలభారతి:** విశ్వబ్రాహ్మణులు సమసమాజ నిర్మాణ కర్తలని సమాజంలో అన్ని జాతుల వారికి అండగా ఉంటూ విశ్వబ్రాహ్మణులు మాత్రం కొవ్వొత్తుల కరిగిపోయారని బిసి కులాల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి ఆవేదన వ్యక్తం చేశారు. విశ్వబ్రాహ్మణుల సేవలను గుర్తించిన ప్రధానమంత్రి సెప్టెంబర్ 17న విశ్వకర్మ జయంతి రోజున పిఎం విశ్వకర్మ కౌశల్ యోజన పథకం దేశవ్యాప్తంగా అధికారికంగా ప్రారంభించడం సంతోషకరమన్నారు. 33 వేల కోట్ల రూపాయలతో సుమారు 16 కులాలు అభివృద్ధి చెందే విధంగా విశ్వకర్మ కౌశల్ పథకాన్ని హైటెక్ సిటీ శిల్పారామం లో ప్రారంభిస్తున్నందున విశ్వబ్రాహ్మణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. గురువారం పటేల్ నగర్ లోని శ్రీ విశ్వకర్మ సంఘం 11వ వార్షికోత్సవం భాస్కరా చారి అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గణేష్ చారి హాజరై మాట్లాడుతూ ఐదు శాతం వడ్డీ రాయితో ఎలాంటి పూచికత్తు లేకుండా పీఎం విశ్వకర్మ కౌశల్ యోజన పథకం ద్వారా మూడు లక్షల రూపాయల రుణ సదుపాయం కల్పించడమే కాకుండా సాంప్రదాయ చేతి వృత్తిదారులకు టూల్ కిట్టు కోసం 15,000 ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. సెప్టెంబర్ 17న విశ్వకర్మ జయంతి రోజున అధికారికంగా పథకాన్ని ప్రారంభించాలని అన్ని రాష్ట్రాలకు ప్రధానమంత్రి ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ తగిన ప్రాధాన్యత ఇస్తూ ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. 17న ఉప్పల్ బాగాయత్ లో విశ్వకర్మ మహోత్సవం నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి మంత్రులు కేటీఆర్, గంగుల కమలాకర్, శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, మల్లారెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం తో పాటు అన్ని పార్టీల ప్రతినిధులను ఆహ్వానిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాగవరం భాస్కరాచారి, పులిమామిడి శ్రీహరి, నరేష్, ఆనంద్, కోదండరాములు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోంది

**బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు నరసింహయాదవ్**

**షాద్ నగర్,విశాలభారతి:** బిజెపి దీక్షను భగ్నం చేసి, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డిని అక్రమంగా ధర్నా వేదిక నుంచి అరెస్టు చేయడం హేయమైన చర్యఅని కేశంపేట బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు నరసింహయాదవ్ అన్నారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మండల అధ్యక్షుని ఆధ్వర్యంలో కేశంపేట మండల కేంద్రంలో నిరసన తెలిపి కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని,ఓ జాతీయ పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి అని చూడకుండా అకారణంగా అరెస్ట్ చేసి దీక్షను భగ్నం చేయడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పల్లె అంజయ్య, సిల్వేర్ లింగయ్య, పాండురంగారెడ్డి, భక్తవత్సల్, తిరుపతి, కుమార్ గుప్తా, కర్రెడ్ల నరేందర్ రెడ్డి, పారేష్ యాదవ్, జెట్టూరి గోపాల్ రెడ్డి, పి.ఆంజనేయులు, రాజు నాయక్, డి యాదయ్య, సాటు శ్రీకాంత్, రెడ్యా, సి.యాదయ్య, జె జైపాల్ రెడ్డి, సొప్పరి వెంకటేష్, శేఖర్, వి.రమేష్, సత్యం, చెన్నయ్య పాల్గొన్నారు.



# జిన్నారం ప్రతిభ విద్యానికేతన్ స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు**

**జిన్నారం, విశాల భారతి:** ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో భాగంగా జిన్నారంలోని ప్రతిభ విద్యా నికేతన్ స్కూల్ లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ సార శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందజేశారు. పాఠశాలలో వారు చేసిన సేవలు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ నిర్వహించిన బాధ్యతలను సక్రమంగా అందించడంతో మానస మరియు కీర్తన లకు ఉత్తమ అవార్డులు అందజేశారు. ఇరువురికి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు

# సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి



**శంబిపూర్ రాజుకు వినతి పత్రం అందజేసిన సంఘ సభ్యులు**

**జిన్నారం, విశాల భారతి:** సమగ్ర శిక్షా ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ఆ సంఘ సభ్యులు ప్రభుత్వ విప్ శంబిపూర్ రాజు నీ కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. వినతి పత్రంలో సమగ్ర శిక్షా ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలని, ఉద్యోగులందరికీ భద్రత కల్పించాలని, ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 10 లక్షలు, ఆరోగ్య భీమా ఐదు లక్షలు సౌకర్యం కల్పించాలని, అప్పటివరకు తక్షణమే కనీస వేతన చట్టం అమలు చేయాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని ఆయన అన్నారని సంఘ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శేషాద్రి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
07
శుక్రవారం,
15 సెప్టెంబర్ 2023
హైదరాబాద్



# బాబు అరెస్ట్ కక్ష సాధింపు చర్యనే కండ్లకు గంతలతో నిరసన

- **చంద్రబాబును వెంటనే విడుదల చేయాలి**
- **చంద్రబాబు నాయుడు అభిమాన సంఘం జాతీయ**
- **అధ్యక్షులు తలారి శ్రీనివాసరావు**

**ఓయూ,విశాలభారతి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ఎదుట గురువారం చంద్రబాబు నాయుడు అభిమాన సంఘం జాతీయ అధ్యక్షుడు ఓయూ పరిశోధన విద్యార్థి ( పీహెచ్డీ ),తలారి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అప్రజాస్వామిక అరెస్టును చూడలేమంటూ కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పూర్తి స్థాయిలో కక్ష పూరితంగా చంద్రబాబు నాయుడును దోషిగా చిత్రీకరణ కోసం ఏపీ సీఎం అండ్ టీం పని చేస్తోందన్నారు. రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తు ప్రజాస్వామ్యాన్ని ఖునీ చేస్తున్న వారికి రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ప్రదానం గా హైదరాబాద్ నగరానికి ప్రపంచ ప్రఖ్యాతులు తెచ్చి దిగ్గజ ఐటీ కంపెనీలు తీసుకు వచ్చిన ముందుచూపు ఉన్న విజన్ ఉన్న నేత చంద్రబాబు అని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు ఫ్యాన్స్ గోపీ, నరేందర్,మల్లేష్, కృష్ణంరాజు, దిలిఫ్, వెంకటేష్, ప్రదీఫ్, మహేష్, అజయ్, శ్రీనాద్,నరేష్ తో పాటుగా పీహెచ్డీ విద్యార్థులు పాల్గొన్నారు.



# త్వరలో పటాన్ చెరుకు బాబా రాందేవ్ రాక

- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **హరిద్వార్ లో పతాంజలి సంస్థ సీఈవో బాలకృష్ణతో భేటీ**

**పటాన్ చెరువిశాలభారతి :** యోగా గురువు బాబా రాందేవ్ అతి త్వరలో పటాన్ చెరులో పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. హరిద్వార్ లోని పతాంజలి సంస్థ సీఈవో బాలకృష్ణతో గురువారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పటాన్ చెరు పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న యోగ కేంద్రం వివరాలను ఆయనకు వివరించారు. మినీ ఇండియాగా పేరొందిన పటాన్ చెరు నియోజకవర్గంలో దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. వివిధ కార్యక్రమాల ద్వారా యోగ ప్రాముఖ్యతను ప్రజలకు వివరించడం జరుగుతోందని తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో అందరికీ ఉపయోగపడేలా యోగా



కేంద్రాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. యోగా కేంద్రం ప్రారంభోత్సవానికి బాబా రాందేవ్ ముఖ్య అతిథిగా హాజరు కావాలని విజ్ఞప్తి చేయగా, ఇందుకు వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, ఎమ్మెల్యే సోదరుడు, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

# 'పేద విద్యార్థులకు కంప్యూటర్ విద్య'

తుర్కయంజాల్, విశాలభారతి: షైన్ ఎన్జీవో, స్ట్రాటస్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో రాగన్నగూడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్ట్రాటస్ గ్లోబల్ ఇంటర్నేషనల్ టీం బెట్టి, రఫెల్, విజయ్‌యాదవ్, విజయ్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా షైన్ ఫౌండర్ పరమేశ్వరి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన కంప్యూటర్ విద్యను అందించేందుకు పైలట్ ప్రాజెక్టుగా రాగన్నగూడ స్కూల్‌ను ఎంచుకున్నామన్నారు. భవిష్యత్‌లో మిగతా పాఠశాలలకు విస్తరిస్తామన్నారు. తమకు మద్దతు అందిస్తున్న స్ట్రాటస్ గ్లోబల్ టీమ్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కౌన్సిలర్ అనురాధ దర్శన్ మాట్లాడుతూ కంప్యూటర్ విద్య అందరికీ అవసరమని, పేద పిల్లలు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలో షైన్ ఎన్జీవో సంస్థ కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ సామ భీంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.








# కొనసాగుతున్న కాంట్రాక్టు అధ్యాపకుల ఆందోళన

**10వ రోజు మానవహారం.**

ఓయూ,విశాలభారతి: ఉస్మానియా విశ్వవిద్యాలయం కాంట్రాక్టు అధ్యాపకులు రెగ్యులరైజ్ కోసం నిర్వహిస్తున్న చాక్ అండ్ పెన్ డౌన్ గురువారం నాటికి 10వ,రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆర్ట్స్ కళాశాల బస్టాండ్ ఎదుట దీక్ష, మానవహారం నిర్వహించారు.సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు అన్ని అర్హతలు ఉన్న తమను రెగ్యులరైజ్ చేయాలని కోరారు.కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ అధ్యక్షుడు డా.ధర్మతేజ మాట్లాడుతూ. తమను రెగ్యులర్ చేయకుంటే ఉద్యోగులు,విద్యార్థులను కలుపుకుని ఉద్యమం ఉధృతం చేస్తామని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని యూనివర్సిటీ ల్లో తమ ఉద్యమం ఉవ్వెత్తున జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డా.వేల్పుల.కుమార్,రేష్మారెడ్డి,సీమర్ల.విజయేందర్ రెడ్డి,రామేశ్వర్ రావు,కృష్ణయ్య,స్రవంతి రెడ్డి, సత్యం,వెంకటేశ్వర్లు, సి.యచ్.వెంకట్,రమేష్,కిరణ్,నరేందర్ రెడ్డి, ప్రేమ్ కుమార్,అశోక్, మాధవి,రాజు,మల్లారెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు పొలాల అమావాస్య శుభాకాంక్షలు

**విశాల భారతి, నారాయణఖేడ్:** రైతులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే పొలాల అమావాస్య వేడుకల్లో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జనవాడే సంగప్ప పాల్గొన్నారు. నాగిల్ గిద్ద మండలం లోని ఎనక్ పల్లి, కరస్ గుత్తి తండాల్లో పర్యటించిన సంగప్ప.. పాడి పశువులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంటలు పుష్కలంగా పండి, రైతులు సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. నారాయణఖేడ్ అసెంబ్లీ కన్వీనర్ రజనీకాంత్, సీనియర్ నాయకులు సాయిరాం, సంజు పాటిల్, దిగంబర్, పట్నం మాణిక్, సతీష్, సాయి సాగర్ పాల్గొన్నారు.

### గణేష్ మండప నిర్వాహకులు తాత్కాలిక

# విద్యుత్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకోండి



**షాద్ నగర్ విశాలభారతి:** గణేష్ మండపాల నిర్వాహకులు మండపాల వద్ద తాత్కాలిక విద్యుత్ కనెక్షన్ కోసం షాద్ నగర్ లో గల విద్యుత్తు కార్యాలయం లో దరఖాస్తు చేసుకోవాలని విద్యుత్తు డివిజనల్ ఇంజనీర్ టి.యాదయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 18 నుండి 28వ తేదీ వరకు జరగనున్న వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విద్యుత్ సంస్థ గణేష్ మండపాల నిర్వాహకులకు తాత్కాలిక పద్ధతిలో విద్యుత్ సరఫరా అందించేందుకు ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నారన్నారు. విద్యుత్ ప్రమాదాలను నివారించటంతో పాటు విద్యుత్ చౌర్యాన్ని సైతం నివారించడానికి ప్రత్యేక విద్యుత్ కనెక్షన్ ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. 250 వాట్ల విద్యుత్ కనెక్షన్ కోసం 500 రూపాయలు, 250 నుండి 500 వాట్ల వరకు వెయ్యి రూపాయలు, 500 పైచిలుకు వాట్ల వరకు 1500 రూపాయలు రుసుం చెల్లించి కనెక్షన్ తీసుకోవాలని సూచించారు. వెయ్యి వాట్లపై చిలుకు విద్యుత్ వినియోగం వాడే వారికి అదనంగా ప్రతి 500 వాట్ల వరకు 750 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు విద్యుత్ సిబ్బందికి సహకరించి భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా గణేష్ నవరాత్రులను జరుపుకోవాలని సూచించారు. విద్యుత్ కనెక్షన్ లో తొందరపాటు పడి అక్రమ కనెక్షన్ తీసుకొని ప్రమాదాలకు గురికావడంతో పాటు విద్యుత్ సంస్థకు నష్టం చేకూర్చకూడదని ఆయన విజ్ఞప్తి చేశారు.